సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

RNI APTEL / 2018/76380

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 07 సంచిక : 362 | పేజిలు : 08, వెల రూ. 2 రూ/ | మంగళవారం 17-03-2026

## అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్ ను మత్తుపదార్థాల అడ్డాగా మార్చారు



- పుట్టా మహేష్ వ్యవహారంపై చంద్రబాబు ఎందుకు మాట్లాడరు ?
- మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సూటి ప్రశ్న
- దొరికిపోతున్న కూటమి ప్రజా ప్రతినిధులు:
- మత్తుపదార్థాల నిలయంగా ఆంధ్రప్రదేశ్:
- ప్రొద్దుటూరులో మీడియాతో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి
- చంద్రబాబు పాలనలో మత్తులో రాష్ట్రం
- పుట్టా మహేష్ ఘటనే ఇందుకు నిదర్శనం

ఒకప్పుడు అన్నపూర్ణగా చెప్పుకునే ఆంధ్రప్రదేశ్ ను కూటమి ప్రభుత్వం మత్తు పదార్థాల నిలయంగా మార్చిందని వైఎస్సార్సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మండిపడ్డారు. మిగతా 2లో

### డ్రగ్స్ పార్టీలో పట్టుబడిన టీడీపీ ఎంపీ..

# అనర్హత వేటు వేయాలి

ఏలూరు టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్ మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీలో పట్టుబడిన ఘటనపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. ఒక ఎంపీ అయ్యి ఉండి డ్రగ్స్ పార్టీలో పట్టుబడటం సిగ్గుచేటని విమర్శించారు. ఆ ఎంపీపై తక్షణమే అనర్హత వేటు వేయాలని, తెలుగుదేశం పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.



ఏలూరు టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్ మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీలో పట్టుబడిన ఘటనపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. ఒక ఎంపీ అయ్యి ఉండి డ్రగ్స్ పార్టీలో పట్టుబడటం సిగ్గుచేటని విమర్శించారు. ఆ ఎంపీపై తక్షణమే అనర్హత వేటు వేయాలని, మిగతా 2లో

### ఆ మహనీయుని త్యాగం ఈనాటికీ

# మనకు స్ఫూర్తి

**యుద్ధం ప్రభావం ఉందని కుంగిపోవాల్సిన అవసరం లేదు**

**ఇది స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్ : సీఎం చంద్రబాబు**

- గత పాలనపై, రాజధాని విధ్వంసంపై ఆవేదన
- అభివృద్ధి, సంక్షేమం మా లక్ష్యం
- ఆంధ్రుల ఆత్మగౌరవం, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం తన ప్రాణాలనే అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా రాజధాని అమరావతిలో చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది.
- శాఖమూరులో ఏర్పాటు చేసిన 58 అడుగుల భారీ కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్, కందుల దుర్గేష్, బిజెపి నేత మాధవ్ కలిసి ఘనంగా ఆవిష్కరించారు.
- పొట్టి శ్రీరాములు జ్ఞాపకార్థం ఒక ప్రత్యేక పోస్టల్ కవర్‌ను కూడా విడుదల చేశారు.
- విగ్రహావిష్కరణ అనంతరం జరిగిన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.




ఆంధ్రుల ఆత్మగౌరవం, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం తన ప్రాణాలనే అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా రాజధాని అమరావతిలో చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది .శాఖమూరులో ఏర్పాటు చేసిన 58 అడుగుల భారీ కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్, కందుల దుర్గేష్, బిజెపి నేత మాధవ్ కలిసి మిగతా 2లో

## ఎల్పీజీ సంక్షోభంపై కేంద్రం అబద్దాలు చెబుతోంది



- ఎల్పీజీ సంక్షోభంపై రాజ్యసభలో రచ్చ
- ఇరాన్ వార్‌తో దేశంలో ఎల్పీజీ గ్యాస్ లభ్యంత గందరగోళంగా మారింది

న్యూఢిల్లీ: ఇరాన్ వార్‌తో దేశంలో ఎల్పీజీ గ్యాస్ లభ్యంత గందరగోళంగా మారింది. సోమవారం పార్లమెంటులో ఈ సంక్షోభంపై దుమారం రేగింది. ఒకవైపు ఎల్పీజీ కొరతలేదని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, వాస్తవ పరిస్థితి ఆందోళనగా కరంగా ఉందని కాంగ్రెస్ నేత మల్లికార్జున్ ఖర్గే విమర్శలు గుప్పించారు. దీంతో ప్రతిపక్ష నాయకుడు మిగతా 2లో

### త్యాగానికి మానవరూపం

# అమరజీవి పొట్టి శ్రీరాములు

**నిత్య పోరాటయోధుడు పొట్టి శ్రీరాములు**

- యువగళంలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా: 'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్' ఆవిష్కరణలో మంత్రి లోకేశ్
- అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగానికి మానవరూపంగా నిలిచారని మంత్రి నారా లోకేశ్ కొనియాడారు.
- శాఖమూరులో 58 అడుగుల కాంస్య విగ్రహ ఆవిష్కరణ అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు.




అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగానికి మానవరూపంగా నిలిచారని మంత్రి నారా లోకేశ్ కొనియాడారు. శాఖమూరులో 58 అడుగుల కాంస్య విగ్రహ ఆవిష్కరణ మిగతా 2లో

### రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధితోనే

# అమరజీవికి నిజమైన నివాళి

**తెలుగు జాతికి నిత్యం సమస్యలే...**


- ఆర్యవైశ్యులకు అండగా కూటమి ప్రభుత్వం...
- శ్రీరాములు త్యాగాన్ని నిరంతరం గుర్తుంచుకునేలా స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్
- శ్రీరాములు త్యాగంతో రాష్ట్రం... రైతుల త్యాగంతో రాజధాని
- వైశ్యులను వేర్వేరు పేర్లతో కాకుండా... ఆర్యవైశ్యులుగా పరిగణించేలా జీవో తెస్తాం



రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోగలిగినప్పుడే అమరజీవి పొట్టి శ్రీరాములుకు నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందని ముఖ్యమంత్రి మిగతా 2లో

# ఇరాన్ అబద్ధపు ప్రచారానికి AIని వాడుతోంది

- ఇరాన్ దేశం తన సైనిక బలహీనతను కప్పిపుచ్చుకోవడానికి మీడియా మానిప్యులేషన్, కృత్రిమ మేధ ను ఒక ఆయుధంగా వాడుకుంటోందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విమర్శించారు.



ఇరాన్ దేశం తన సైనిక బలహీనతను కప్పిపుచ్చుకోవడానికి మీడియా మానిప్యులేషన్, కృత్రిమ మేధ ను ఒక ఆయుధంగా వాడుకుంటోందని మిగతా 2లో

# పిల్లలను చంపే నేరస్థుడ్ని లేపేస్తాం: ఇరాన్

- ప్రస్తుతం ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజిమిన్ నెతన్యాహు ఉనికిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.



టెహ్రాన్: ప్రస్తుతం ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజిమిన్ నెతన్యాహు ఉనికిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఆయన ప్రాణాలతో ఉన్నారా, లేరా? ఉంటే ఎందుకు బయిటకి రావడం లేదు అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఇరాన్ కీలక ప్రకటన చేసింది. మిగతా 2లో

## పొట్టి శ్రీరాములు గారికి వైఎస్ జగన్ నివాళి



- పదో తరగతి విద్యార్థులకు వైఎస్ జగన్ శుభాకాంక్షలు
- ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు ప్రాణత్యాగం చేసిన మహనీయుడు.. అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి మార్చి16

ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు ప్రాణత్యాగం చేసిన మహనీయుడు.. అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి (మార్చి16) నేడు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని వైఎస్సార్‌సీపీ అధినేత, మిగతా 2లో

### భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు

# ఆద్యుడు ఆయనే

**సినిమా కంపల్సరీ కాదు**

**ఈ వాటర్ గ్రిడ్ ప్రాజెక్టులకు అడుగులు వేస్తున్నాం**


**19 అంశాలపై చర్చ జరగాల్సిందే!**

- భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆద్యుడు పొట్టి శ్రీరాములు అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.
- అమరావతిలో పొట్టి శ్రీరాములు భారీ విగ్రహం ఆవిష్కరణలో ఆయన పాల్గొన్నారు.
- తెలుగు జాతి ఉనికి కోసం పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేశారని గుర్తు చేశారు.
- 58 రోజుల దీక్షకు గుర్తుగా 58 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేశామన్నారు.
- పొట్టి శ్రీరాములు త్యాగానికి గుర్తుగా అమరజీవి జలధార పేరుతో జల్ జీవన్ మిషన్‌ను అమలు చేస్తున్నామని తెలిపారు.
- నీరు తాగే ప్రతిఒక్కరూ ఆయన్ను స్మరించుకోవాలని సూచించారు.

భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆద్యుడు పొట్టి శ్రీరాములు అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.అమరావతిలో పొట్టి శ్రీరాములు భారీ విగ్రహం ఆవిష్కరణలో మిగతా 2లో



## అమరజీవి ప్రాణల త్యాగ ఫలితమే తెలుగు జాతి ఉనికి



- పట్టుదలకు, కార్యదక్షతకు మారుపేరు అమరజీవి పొట్టి శ్రీరాములని, ఆయన ప్రాణ త్యాగ ఫలితమే తెలుగు జాతి ఉనికి అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత కొనియాడారు.
- అమరజీవి పొట్టి శ్రీరాముల 125 జయంతి సందర్భంగా తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆయన విగ్రహానికి పూల మాలలు ఘన నివాళులర్పించారు. మిగతా 2లో

## ఇమామ్ మౌజన్ లకు రంజాన్ విపిఆర్ తోఫా





**నెల్లూరు, ఆత్మకూరు, ఏఎస్ పేట, మార్చ్ 16, (సీమకిరణం న్యూస్) :** ఏఎస్ పేట మండలంలోని 15 మసీదులలో ప్రార్థనలు నిర్వహించే ఇమామ్ మౌజన్ లు 30 మందికి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి (విపిఆర్) రంజాన్ తోఫా ప్యాకెట్లను సోమవారం మాజీ ఎంపీటీసీ షేక్.షబ్బీర్ భాష పలువురు మైనారిటీ నాయకుల సమక్షంలో ఏఎస్ పేట లోని దర్గా ఆవరణలో గల మదీనా మసీద్ లో అందరూ ఇమామ్ మౌజనులకు తోఫా ప్యాకెట్లను అందజేశారు. తోఫా అందుకున్న ఇమామ్ మౌజన్ లు విపిఆర్ కు తోఫా అందజేసిన స్థానిక మైనార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా షబ్బీర్ భాష మాట్లాడుతూ ఇమామ్ మౌజన్ లు పవిత్ర రంజాన్ మాసంలో నెల మొత్తం ఉపవాసాల తో పాటు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారని ఆ ఇమామ్ మౌజన్ లు సంతోషంగా పండుగ జరుపుకోవాలని ఉద్దేశంతో మన పార్లమెంటు సభ్యులు విపిఆర్ ఈ తుఫాను అందించారని వారన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు షేక్ రహమత్ నవాజ్,సయ్యద్ రఫీ ఇతర నాయకులు ముస్లిం సోదరులు అన్ని మసీదుల ఇమాములు మౌజనులు పాల్గొన్నారు.

## అర్జీదారులు సంతృప్తి చెందేలా ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలి

### జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్



**కర్నూలు ప్రతినిధి మార్చి 16 (సీమకిరణం న్యూస్) :** జిల్లాలో ప్రజల నుండి అందుతున్న అర్జీలను అధికారులు సత్వరంగా పరిశీలించి, అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ -- పీజీఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా ప్రజల వినతులను జాయింట్ కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పీజీఆర్ఎస్‌లో నమోదైన ప్రతి అర్జీని సంబంధిత శాఖ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, ప్రజలు సంతృప్తి చెందేలా నాణ్యతతో కూడిన పరిష్కారం అందించాలన్నారు. అధికారులు తమ లాగిన్‌లలోకి వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, పెండింగ్‌లో ఉంచకుండా వేగవంతంగా పరిష్కరించాలన్నారు. ఏ ఒక్క అర్జీ కూడా నిర్దేశించిన గడువు (ఎస్ఎల్ ఏ) ను మించకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పరిష్కరించిన అర్జీలు తిరిగి రీ-ఓపెన్ అయ్యే పరిస్థితి రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే "ఎట్ టు వ్యూ"లో అర్జీలు పెండింగ్‌లో ఉండకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ప్రియంవద, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు









**కర్నూల్ ప్రతినిధి మార్చి 16 (సీమకిరణం న్యూస్) :** జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు సోమవారం నుండి జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన పదోతరగతి పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేపట్టారు. జిల్లాలో జరుగుతున్న పదవ పరీక్ష కేంద్రాల ను డిఎస్పీలు, సిఐలు , ఎస్సైలు , పోలీసు సిబ్బంది తనిఖీ చేశారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మొబైల్ ఫోన్లు , ఎలక్ట్రానిక్ పరికరాలు, తీసుకురాకుండా కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహించారు. అలాగే ప్రశ్నపత్రాల రవాణా భద్రతా పరంగా ప్రత్యేక స్కార్ట్ ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో 144 సెక్షన్ అమల్లో ఉన్నందున గుంపులు గుంపులుగా ఎవరు ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు





**కర్నూలు ప్రతినిధి మార్చి 16 (సీమకిరణం న్యూస్) :** అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి ని పురస్కరించుకొని సోమవారం కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్ లు అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**ఆయన త్యాగం, పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు.**

ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా మాట్లాడుతూ ... భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు, ముఖ్యంగా ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి తన ప్రాణాలను అర్పించి చరిత్రలో అమరజీవిగా నిలిచిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఆయన త్యాగం, పట్టుదల వల్లే ఆంధ్ర రాష్ట్రం ఆవిర్భవించిందని, దేశ చరిత్రలో ఆయనకు ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. సమాజ సేవలో నిబద్ధతతో పనిచేయడానికి ఆయన జీవితం ప్రేరణనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ జావేద్, ఆర్ ఎస్సైలు, ఎ ఆర్ , డిసిఆర్ బి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎండల తీవ్రతలతో ఆస్తి , ప్రాణ నష్టం జరగరాదు

### జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ






**కర్నూలు ప్రతినిధి మార్చి 16 (సీమకిరణం న్యూస్) :** జిల్లాలో కొనసాగుతున్న ఎండల తీవ్రత వలన ఆస్తి , ప్రాణ నష్టాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో అధికారులను కోరిన జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ. సోమవారం సాయంకాలం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో ఎండల తీవ్రతను ఎదుర్కొనడానికి తీసుకోవలసిన చర్యలపై జిల్లా సమన్వయ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులు తీసుకొనవలసిన పలు సూచనలు జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ జారీ చేశారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ... జిల్లాలో ఎండల తీవ్రత వలన ఆస్తి మరియు నష్టాలు ప్రాణ నష్టాలు జరగకుండా జిల్లా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.

**జారీ చేసిన ముఖ్యమైన సూచనలు:-**

మున్సిపాలిటీల ట్రాఫిక్ జంక్షన్ నందు నీడ సౌకర్యం కల్పించాలి. అన్ని ముఖ్యమైన బస్టాండ్లు, బస్సు షెల్టర్ లలో త్రాగునీటి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి. పాఠశాలలలో, కాలేజీలలో పరిశుభ్రమైన త్రాగునీరు మరియు విద్యార్థులకు ఎండ తగలకుండా చర్యలు తీసుకోవాలి. డి డబ్ల్యూ ఎం ఏ , డి ఆర్ డి ఏ లకు పనిచేసే వారికి, వ్యవసాయ పనులు చేసే వారికి , పారిశ్రామికులు పనిచేసే ప్రదేశాలు , ఫ్యాక్టరీలలో పరిశుభ్రమైన త్రాగునీరు ,మజ్జిగ , నీడ సౌకర్యం ఉండేలాగా అధికారులు చర్యలు తీసుకోవాలి. గ్రామ వార్డు సెక్రటరీల ద్వారా , స్వయం సహాయక బృందాల ద్వారా , స్వచ్ఛంద సంస్థల ద్వారా అవసరమైన ప్రదేశాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయించాలని, దేవస్థానాలలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు , మజ్జిగ, నీటి మరియు నీడ వసతులు కల్పించాలని, మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకు ఎండలో పని చేసేది లేకుండా చూడాలని , జిల్లాలోని అగ్నిమాపక కేంద్రాలు అన్నివేళలా ప్రమాదాలు నివారించడానికి తయారుగా ఉండాలని అగ్నిమాపక యంత్రాలు , సిబ్బందిని , నీటిని అందుబాటులో ఉంచుకోవాలని , గ్రామాలలో గడ్డివాముల దగ్గర మంటలను ఆర్పే నిమిత్తం నీటి సౌకర్యం కలిగి ఉండాలని , పొలాలలో ఉన్న బావులు , చెరువులు , మైనింగ్ తర్వాత ఏర్పడ్డ నీటి కుంటల దగ్గర పిల్లలు స్నానాలు చేయకుండా చర్యలు తీసుకోవాలని, ప్రమాదం ఉన్నది అన్న హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని , అడవులలో మంటలు ఏర్పడకుండా అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని పరిసర ప్రాంత ప్రజలను అన్ని విధాల అవగాహన కల్పించాలని కోరారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ముఖ్యమైన ప్రదేశాలలో వడదెబ్బ తగిలిన వ్యక్తికి వెంటనే చికిత్స అందించే విధంగా చర్యలు చేపట్టడంతో పాటు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అధికారులు డైలీ స్టేటస్ రిపోర్టును సాయంకాలం 3 గంటల్లోగా కలెక్టర్ కార్యాలయానికి నివేదించాలని డిఆర్ఓ కోరారు. ఈ సమావేశానికి జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ మనోహర్ , డిజాస్టర్ మేనేజ్మెంట్ అధికారి సురేష్ కుమార్ , డి ఎం హెచ్ ఓ భాస్కర్, డి సి హెచ్ ఎస్ జఫ్రుల్లా, ఆర్ టి సి ఆర్ ఎం శ్రీనివాసులు,జె డి అగ్రికల్చర్ వరలక్ష్మి, కర్నూలు మున్సిపల్ అడిషనల్ కమీషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎండోమెంట్ ఏసి సుధాకర్ రెడ్డి, డ్వామా పిడి మాధవి లత, జిల్లా ఫైర్ ఆఫీసర్. భరత్ కుమార్ రెడ్డి, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణ రెడ్డి, డిఆర్డిఏ ఐసిడిఎస్ సూపర్డెంట్, ఫారెస్ట్ అధికారులు, సహాయ పంచాయతీ అధికారి మొదలగు అధికారులు పాల్గొన్నారు. జిల్లాలోని తహసీల్దారులు , మండల అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమావేశంలో పాల్గొన్నారు.



# ఈ నెల 18 న విశాఖకు షర్మిల రాక

### విశాఖ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు హాసిని వర్మ ఆధ్వర్యంలో వై ఎస్ షర్మిల సభ ఏర్పాటు

### ఆనందపురం మండలంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు

### భారీగా తరలి రానున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,అభిమానులు, రైతులు

**ఉత్తరాంధ్ర ప్రతినిధి,మార్చి 16 (సీమకిరణం న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఈనెల 18వ తేదీన జిల్లాలో పర్యటించనున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు హాసిని వర్మ తెలిపారు. ఉపాధి హామీ కూలీలకు రావాల్సిన బకాయిలు, పనుల కల్పనలో లోపాలను పరిశీలించేందుకు ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల నేరుగా క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తున్నారనీ కేంద్రంలో బిజెపి కూటమి ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడిచిందని బీజేపీ ఆటలు ఇక సాగనివ్వమని రాష్ట్రంలో కూడా టీడీపీ కూటమి ప్రభుత్వం బీజేపీ కి దాసోహం అయిందని మోడీ కి వంగి దండాలు పెడుతూ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని వైసీపీ నేత జగన్ కూడా మోడీ భజనలోనే ఇంకా ఉన్నారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో విస్తృత పర్యటనలు చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఏపీ రాష్ట్రంలో పూర్వ వైభవం తీసుకువచ్చేలా ఏ ఒక్క అవకాశం వదలకుండా ఒకవైపు కేంద్రంలో మోడీ ప్రభుత్వ తీరును ఎండగడుతూ మరోవైపు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి చురకలు అంటిస్తూ, తన అన్న జగన్ పార్టీని వదలకుండా విమర్శలు చేస్తూ ముందుకు సాగుతున్నారు వై ఎస్ షర్మిల.

**వై ఎస్ షర్మిల పర్యటనలో...**

కూలీలతో కలిసి మట్టి పనుల్లో పాల్గొని తట్టలు మోశారు. మహాత్మా గాంధీ పేరును పథకం నుండి తొలగించడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ, మోదీ ప్రభుత్వం పథకాన్ని నీరుగారుస్తోందని ఆరోపించారు. అక్కడక్కడ రచ్చబండ కార్యక్రమాలు: నక్కపల్లి, తిమ్మరాజుపేట, పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలం దంగభద్ర గ్రామాల్లో రచ్చబండ ద్వారా కూలీల కష్టాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ఇప్పుడు విశాఖ జిల్లా పర్యటనలో భాగంగా ఆనందపురం మండలం కోరాడ గ్రామానికి ఈ నెల 18 వ తేదీన ఆమె రానున్నారు అక్కడ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి రైతుల సమస్యలపై ఆరా తీస్తూ ముందుకు సాగుతున్నారు.. ఇప్పటికే ఆమె విజయనగరం, బొబ్బిలిలో పలు గ్రామాలను సందర్శించి అక్కడ రైతుల యొక్క కష్టాలను,ఉపాధి హామీ కూలీల పరిరక్షణకు ఆమె సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. పరిరక్షణ యాత్ర: ఉపాధి హామీ పథకాన్ని పరిరక్షించుకోవాలని, కూలీలందరూ కాంగ్రెస్ పార్టీకి సిఅండగా ఉండాలని ఆమె పిలుపునిస్తూ రైతులకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని ఆమె తన పర్యటనను దిగ్విజయంగా కొనసాగిస్తున్నారు.


## తెలుగు ప్రజల తేజస్సు పొట్టి శ్రీరాములు

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు బి. క్రాంతి నాయుడు




**కర్నూల్ ప్రతినిధి మార్చి 16 (సీమకిరణం న్యూస్) :** తెలుగు ప్రజల తేజస్సు పొట్టి శ్రీరాములు అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బి. క్రాంతి నాయుడు అభిప్రాయ పడ్డారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన అమరజీవి పొట్టి శ్రీరాములు 126వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటమునకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో క్రాంతి నాయుడు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు అనగానే ఆంధ్ర రాష్ట్ర ఆవిర్భావం కోసం ప్రాణాలర్పించిన వీరుడిగానే చాలా మందికి తెలుసని కానీ స్వాతంత్ర్యోద్యమం లోనూ ఆయన పాత్ర అమోఘమని, కుల రహిత సమాజం కోసం పోరాడారని, ప్రేమ, వినయం, సేవ నిస్వార్థతలు మూర్తీభవించిన స్వరూపమే శ్రీపొట్టి శ్రీరాములు గారని మహాత్మాగాంధీ గారి మన్ననలు పొందారన్నారు. పొట్టి శ్రీరాములు వంటి కార్య దీక్షాపరులు పదిమంది ఉంటే ఒక్క సంవత్సరంలోనే స్వాతంత్ర్యం సాధించవచ్చని గాంధీజీ అన్నాడని ఆయన 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి తనువు చాలించి అమర జీవిగా నిలిచాడని కాంగ్రెస్ నాయకులు శ్రీ పొట్టి శ్రీరాములు సేవలను కొనియాడారు. అదేవిధంగా త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయని కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను తప్పకుండా గెలిపించుకోవాలని కాంగ్రెస్ శ్రేణులకు క్రాంతి నాయుడు పిలుపునిచ్చాడు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మూలింటి మారెప్ప, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష, ఎమ్మిగనూరు, కోడుమూరు కోఆర్డినేటర్లు ఎం కాశీం వలి, అనంతరత్నం మాదిగ, ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి బాషా, ఏపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్సీ బజారన్న, ఓబీసీఎల్ జిల్లా అధ్యక్షులు డివి సాంబశివుడు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, ఓబీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున, ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి యం సుంకన్న, మంత్రాలయం గోవర్ధన్ రెడ్డి, వెల్దుర్తి శేషయ్య, అబ్దుల్ హై కేశవరెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

## హనీ ఫౌండేషన్ ద్వారా అనాధలకు అండగా నిలబడతాం



**కర్నూలు ప్రతినిధి మార్చి 16 (సీమకిరణం న్యూస్) :** కర్నూల్ నగరం అబ్దుల్లా ఖాన్ ఏస్టేట్ స్కందాన్సీ షాపింగ్ కాంప్లెక్స్ నందు హనీ ఫౌండేషన్ స్థాపించి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఘనంగా వేడుకలు జరిగాయి. అంతేకాకుండా హనీ ఫౌండేషన్ సభ్యురాలు అయినా హానివర్షా రెడ్డి జన్మదిన వేడుకలు కూడా ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా హానివర్షా రెడ్డి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలలో హనీ ఫౌండేషన్ ద్వార ఎన్నో మంచి సహాయ సహకారాలు అందించాము. ఎక్కడైనా పెళ్లిళ్లు కానీ, శుభకార్యాలు కానీ జరిగినపుడు ఆహారం మిగిలినప్పుడు వేస్ట్ కాకుండా మా ఫౌండేషన్ సంప్రదిస్తే ఆహారం వేస్ట్ కాకుండా పేదవారికి, అనాధలకు అందిస్తామన్నారు. అంతేకాకుండా వస్త్రములు కూడా ఎవరైనా ఇవ్వాలనుకున్నవారు మమ్మల్ని సంప్రదించాలన్నారు. అనాధలకు, వృద్ధులకు సహాయం చేయాలనుకున్నవారు మా హనీ ఫౌండేషన్ సంప్రదించాలన్నారు. దీని ద్వారా ఇప్పటికే ఎంతోమంది అనాధలకు మంచి చేయుతనందించాము. రాను రాను ముందు రోజుల్లో మా ఫౌండేషన్ ద్వారా మరెన్నో మంచి కార్యక్రమాలను చేపట్టాలని అనుకున్నమన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ కె మనోహర్రావు, హెచ్ కే రాజశేఖర్ రావు, కల్లె చంద్రశేఖర్ శర్మ, మౌలాలి భాష, నబి రసూల్, ఆర్ట్ శ్రీనివాసులు మరియు కళాకారులు పాల్గొనడం జరిగింది.

## కట్టుదిట్టమైన ఏర్పాట్లతో విశాఖలో పదో తరగతి పరీక్షలు ప్రారంభం



**ఉత్తరాంధ్ర ప్రతినిధి మార్చి 16 (సీమకిరణం న్యూస్) :** జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య సజావుగా కొనసాగుతున్నాయి. మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు ఈ పరీక్షలు నిర్వహిస్తున్నారు. జిల్లాలో మొత్తం 133 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా, 28,983 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు. పరీక్షలు ప్రతిరోజు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు జరుగుతున్నాయి. విద్యార్థులు ఉదయం 10 గంటల తరువాత పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించబడరని అధికారులు తెలిపారు. పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో 1,634 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. సమస్యాత్మకంగా గుర్తించిన 8 పరీక్షా కేంద్రాల్లో ప్రత్యేకంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణను కట్టుదిట్టం చేశారు. విద్యార్థుల సౌకర్యార్థం హాల్ టికెట్ చూపించి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించారు. అలాగే ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకు సహాయం అందించేందుకు 260 మంది స్క్రైబ్స్‌ను ఏర్పాటు చేశారు. పరీక్షలు ఎలాంటి అంతరాయం లేకుండా సజావుగా సాగేందుకు విద్యాశాఖ అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. పరీక్షల నిర్వహణ తీరును జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ విద్యాశాఖ అధికారుల ద్వారా ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అవసరమైన సూచనలు అందిస్తున్నారు.

## రైతన్న సేవలో - మన మంచి ప్రభుత్వం

### అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్' లబ్ధిదారుల ఇళ్లకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు!






**పెద్దకడబూరు మార్చి 16 (సీమకిరణం న్యూస్) :** మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ మూడో విడత నిధులు విడుదల సందర్భంగా సోమవారం రైతులకు తెలియజేస్తు, కరపత్రాలు పంపిణీ చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకాల ద్వారా లబ్ధి పొందిన రైతుల ఇళ్లకు వెళ్లి అవగాహన కల్పించారు. రైతు సంక్షేమమే ధ్యేయం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఆర్థిక సాయం నేరుగా రైతుల ఖాతాల్లో జమ అవుతున్న విషయాన్ని ప్రతి ఇంటికీ వెళ్లి వివరించారు. అవగాహన కల్పనగా ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని తెలిపారు. ఈకార్యక్రమంలో డీలర్లు ఇమ్మానీనయేలు, ఆదాం,హనుమంతు, స్కూలు కమిటీ చైర్మన్ హనుమంతు, దేవసవాయం,బొగ్గుల నరసన్న, సుధాకర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## LPG సిలిండర్లను ఇంట్లో నిల్వ చేసుకుంటున్నారా? జైలు శిక్ష తప్పదు! రూల్స్ తెలుసుకోండి!



మధ్యప్రాచ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఎల్పీజీ గ్యాస్ లభ్యతపై ఆందోళన ఉన్నా, అదనపు సిలిండర్లను నిల్వ చేయడం చట్టవిరుద్ధం, ప్రమాదకరం. భారతదేశంలో 'ఒక ఇల్లు -- ఒక కనెక్షన్' విధానం అమలులో ఉంది. వినియోగదారులు డబుల్ సిలిండర్ కనెక్షన్ (ఐదీజ) ద్వారా రెండు సిలిండర్లు పొందవచ్చు. మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న ఉద్రిక్తతలు, సరఫరా గొలుసు సమస్యల నేపథ్యంలో దేశంలో ఎల్పీజీ గ్యాస్ లభ్యతపై కొంత ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ పరిస్థితుల్లో కొంతమంది అవసరానికి మించి గ్యాస్ సిలిండర్లను నిల్వ చేసుకోవాలని భావిస్తున్నారు. అయితే ఇది ప్రమాదకరమైనదే కాకుండా చట్టవిరుద్ధమైన చర్యగా కూడా పరిగణించబడుతుంది. ప్రభుత్వం, చమురు కంపెనీలు ఎల్పీజీ కనెక్షన్లు, సిలిండర్ నిల్వపై కఠిన నియమాలను అమలు చేస్తున్నాయి. భారతదేశంలో సాధారణంగా ఒక ఇల్లు -- ఒక కనెక్షన్ అనే విధానం అమల్లో ఉంటుంది. అంటే ఒక ఇంటి చిరునామాకు ఒక ఎల్పీజీ కనెక్షన్ మాత్రమే చెల్లుబాటు అవుతుంది. దేశంలో ప్రధానంగా మూడు కంపెనీలు గృహ గ్యాస్ సేవలను అందిస్తున్నాయి. అవి ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఇండేన్ గ్యాస్, హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ హెచ్‌పీ గ్యాస్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ భారత్ గ్యాస్. ఒక వినియోగదారుడు ఇప్పటికే ఒక కంపెనీ నుండి గ్యాస్ కనెక్షన్ తీసుకున్నట్లయితే అదే చిరునామాలో మరో కంపెనీ నుండి కనెక్షన్ తీసుకోవడం చట్టవిరుద్ధంగా పరిగణించబడుతుంది. అయితే వినియోగదారులు తమ కనెక్షన్‌ను డబుల్ సిలిండర్ కనెక్షన్ (డీబీసీ)గా మార్చుకోవచ్చు. ఈ విధానంలో ఒకే కనెక్షన్ కింద రెండు సిలిండర్లు ఉపయోగించుకునే అవకాశం ఉంటుంది. సాధారణంగా గృహ వినియోగదారులకు ఒక సిలిండర్ వాడకం కోసం, మరొకటి రిజర్వ్‌గా ఉండేలా రెండు సిలిండర్లు అనుమతిస్తారు. నిబంధనల ప్రకారం ఒక వినియోగదారుడు సంవత్సరానికి గరిష్టంగా 15 గృహ సిలిండర్లను పొందవచ్చు. అయితే అవసరానికి మించి సిలిండర్లను సేకరించడం లేదా చెల్లుబాటు అయ్యే అనుమతి లేకుండా 40 కిలోగ్రాములకంటే ఎక్కువ ఎల్పీజీ నిల్వ చేయడం చట్టవిరుద్ధంగా పరిగణించబడుతుంది. అటువంటి పరిస్థితుల్లో పరిపాలన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. అక్రమంగా సిలిండర్లను నిల్వ చేయడం లేదా బ్లాక్ మార్కెటింగ్‌లో పాల్గొన్నట్లు తేలితే గ్యాస్ కనెక్షన్ రద్దు చేయడం, భారీ జరిమానాలు విధించడం వంటి చర్యలు తీసుకోవచ్చు. తీవ్రమైన సందర్భాల్లో ఈ కేసులు ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ కింద నమోదు కావచ్చు. ఈ చట్టం ప్రకారం నిందితులకు 3 నెలల నుంచి 7 సంవత్సరాల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది.

## బంగారం కొనేవారికి కేంద్రం అదిరిపోయే గుడ్ న్యూస్.. ఈ ఒక్క నిర్ణయంతో భారీగా తగ్గనున్న ధరలు..!



గత కొంతకాలంగా ఆకాశమే హద్దుగా పెరుగుతున్న బంగారం ధరల మధ్య పసిడి ప్రియులకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. ద్రవ్యోల్బణంతో సతమతమవుతున్న మధ్యతరగతి ప్రజలకు, ఆభరణాల వ్యాపారులకు ఊరటనిస్తూ.. బంగారం బేస్ దిగుమతి ధరను తగ్గిస్తూ మోదీ సర్కార్ సంచలన నిర్ణయం తీసుకుంది. గత కొంతకాలంగా బంగారం ధరల పెరుగుదలతో ఆందోళన చెందుతున్న మధ్యతరగతి ప్రజలకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. అంతర్జాతీయ మార్కెట్లో ధరల అనిశ్చితిని దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం బంగారం బేస్ దిగుమతి ధరను తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. ద్రవ్యోల్బణ సెగతో ఇబ్బంది పడుతున్న వినియోగదారులకు ఇది గొప్ప ఊరటనిచ్చే అంశం. ప్రభుత్వం 10 గ్రాముల బంగారంపై బేస్ దిగుమతి ధరను 12 డాలర్ల మేర తగ్గించింది. గతంలో 1664 డాలర్లుగా ఉండగా.. ఇప్పుడు అది 1652 డాలర్లకు చేరింది.

**బేస్ దిగుమతి ధర అంటే ఏమిటి? దీని వల్ల లాభమేంటి?**

సాధారణంగా దేశంలోకి దిగుమతి అయ్యే బంగారంపై కస్టమ్స్ సుంకం మరియు ఇతర దిగుమతి పన్నులను లెక్కించడానికి ప్రభుత్వం ఒక నిర్దిష్ట ధరకు ప్రామాణికంగా తీసుకుంటుంది. దీనే టారిఫ్ విలువ లేదా బేస్ దిగుమతి ధర అంటారు. ఇప్పుడు ఈ బేస్ ధర తగ్గడం వల్ల దిగుమతిదారులపై భారం తగ్గి.. దేశీయ మార్కెట్లోకి బంగారం తక్కువ ధరకు చేరుతుంది. అంతర్జాతీయ ధరల హెచ్చుతగ్గుల వల్ల పెరిగిన ఖర్చులను ఎదుర్కొంటున్న జువెలర్స్ మరియు బులియన్ వ్యాపారులకు ఈ నిర్ణయం పెద్ద మద్దతుగా నిలుస్తుంది. దిగుమతి ఖర్చులు తగ్గడంతో, ఆభరణాల వ్యాపారులు ఆ ప్రయోజనాన్ని కస్టమర్లకు బదిలీ చేసే అవకాశం ఉంది. తద్వారా దేశీయంగా బంగారం ధరలు కొంతమేర తగ్గే ఛాన్స్ ఉంది.

**ఎందుకు ఈ నిర్ణయం?**

అంతర్జాతీయ ధోరణులకు అనుగుణంగా దేశీయ మార్కెట్ ధరలను సమతుల్యం చేయడానికి సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్‌డైరెక్ట్ టాక్సెస్ అండ్ కస్టమ్స్ ఈ సవరణలు చేసింది. మన దేశీయ మార్కెట్ అంతర్జాతీయ మార్కెట్లతో పోటీ పడేలా ఉండటం మరియు వినియోగదారులపై ధరల ఒత్తిడిని తగ్గించడమే ఈ నిర్ణయం ప్రధాన లక్ష్యం. ఈ నిర్ణయం రాబోయే రోజుల్లో ఈ ప్రభావం దేశీయ రిటైల్ మార్కెట్‌పై ఎలా ఉంటుందో వేచి చూడాలి.

## కారు కొనాలనుకుంటున్నారా? అయితే ఈ గుడ్‌న్యూస్ మీకే! రూ.50000 తగ్గింపు




కియా భారత మార్కెట్లో మార్చి 2026 వరకు పలు కార్లపై ఆకర్షణీయమైన డిస్కౌంట్లను ప్రకటించింది. ఆర్థిక సంవత్సరం ముగిసే ముందు కారు కొనాలనుకునే వారికి ఇది సువర్ణావకాశం. సోనెట్, సెల్టోస్, కారెన్స్ వంటి మోడళ్లపై నగదు తగ్గింపు, ఎక్స్ఛేంజ్ బోనస్, కార్పొరేట్ ప్రయోజనాలతో కలిపి రూ.50,000 వరకు ఆదా చేసుకోవచ్చు. దక్షిణ కొరియా ఆటోమొబైల్ కంపెనీ కియా భారత మార్కెట్లో మార్చి 2026 వరకు తన పలు కార్లపై ఆకర్షణీయమైన డిస్కౌంట్లను ప్రకటించింది. ఆర్థిక సంవత్సరం ముగిసే ముందు కారు కొనాలనుకునే వినియోగదారులను ఆకర్షించడానికి కంపెనీ ఈ ఆఫర్లను అందిస్తోంది. కొన్ని మోడళ్లపై మొత్తం ప్రయోజనం రూ.50,000 వరకు ఉండే అవకాశం ఉంది. కియా సోనెట్ కాంపాక్ట్ ఎస్‌యూవీపై మొత్తం రూ.30,000 వరకు డిస్కౌంట్ లభిస్తోంది. ఇందులో రూ.10,000 క్యాష్ తగ్గింపు, రూ.10,000 ఎక్స్ఛేంజ్ బోనస్, రూ.10,000 కార్పొరేట్ బెనిఫిట్స్ ఉన్నాయి. ఈ మోడల్ భారత మార్కెట్లో టాటా నెక్సాన్, హ్యుందాయ్ వెన్యూ, మారుతి సుజుకి బ్రెజ్జా వంటి ఎస్‌యూవీలతో పోటీ పడుతోంది. మిడ్ సైజ్ ఎస్‌యూవీ అయిన కియా సెల్టోస్ కొనుగోలు చేసే వారికి రూ.20,000 ఎక్స్ఛేంజ్ బోనస్‌తో పాటు ఎక్స్‌టెండెడ్ వారంటీ ప్యాకేజ్ అందుబాటులో ఉంది. ఈ వాహనం హ్యుందాయ్ క్రెటా, హోండా ఎలివేట్, స్కోడా కుషాక్ వంటి కార్లతో మార్కెట్లో పోటీపడుతోంది. కొత్త ఎస్‌యూవీ అయిన కియా సైరోస్ పై మొత్తం రూ.40,000 వరకు ప్రయోజనాలు లభిస్తున్నాయి. ఇందులో రూ.10,000 క్యాష్ తగ్గింపు, రూ.20,000 ఎక్స్ఛేంజ్ బోనస్, రూ.10,000 కార్పొరేట్ ఆఫర్ ఉన్నాయి.

## 25 వేల రైళ్లను ఇండియన్ రైల్వేస్ ఎలా నిర్వహిస్తోంది? మైండ్‌బ్లాంక్ అయ్యే విషయాలు..!



భారతీయ రైల్వేలు ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద నెట్‌వర్క్‌గా సమయపాలన సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ట్రాక్ నిర్వహణ, వాతావరణం, సాంకేతిక సమస్యల వల్ల ఆలస్యాలు జరుగుతున్నప్పటికీ, రైల్వేలు పటిష్ట చర్యలు తీసుకుంటున్నాయి. డేటా లాగర్‌లు, ఆధునిక నిర్వహణ పద్ధతులు, మౌలిక సదుపాయాల మెరుగుదలతో రైళ్ల రాకపోకలు మెరుగుపడి, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందుతున్నాయి. భారతీయ రైల్వేలు ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద రైలు నెట్‌వర్క్‌గా గుర్తింపు పొందాయి. లక్షలాది మంది ప్రయాణికులను ప్రతి రోజు గమ్యస్థానాలకు చేర్చేందుకు రైల్వే ఉద్యోగులు నిత్యం విధుల్లో ఉంటారు. రోజుకు సుమారు 25,000 రైళ్లను సురక్షితంగా నడపడం ద్వారా అధిక స్థాయి కార్యాచరణ విశ్వసనీయతను రైల్వేలు కొనసాగిస్తున్నాయి. అయితే రైల్వే ట్రాక్‌ల నిర్వహణ పనులు, పొగమంచు పరిస్థితులు, చెడు వాతావరణం, మార్గ అడ్డంకులు, గొలుసు లాగడం, నిరసనలు, ట్రాక్‌లపై పశువులు చిక్కుకోవడం వంటి కారణాలు రైళ్ల సమయపాలనను ప్రభావితం చేస్తాయి. ప్రయాణికుల రైళ్లు, సరుకు రైళ్లు సకాలంలో నడిచేలా భారతీయ రైల్వేలు పలు చర్యలు చేపడుతున్నాయి. రైల్వే ఉద్యోగులు డివిజనల్, జోనల్, రైల్వే బోర్డు స్థాయిలో ప్యాసింజర్ రైళ్ల నడకను కఠినంగా పర్యవేక్షిస్తున్నారు. ఆస్తుల విశ్వసనీయతను పెంచడానికి వాటి నిర్వహణ కోసం రోలింగ్ బ్లాక్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టడం, ప్రణాళికాబద్ధంగా మౌలిక సదుపాయాల అడ్డంకులను తొలగించడం, శాస్త్రీయ పద్ధతిలో టైమ్ టేబుల్‌ను హేతుబద్ధీకరించడం వంటి చర్యలు అమలు చేస్తున్నారు. ప్యాసింజర్ రైళ్ల రాకపోకలను నిజ సమయంలో గుర్తించడానికి డేటా లాగర్‌లను ఉపయోగిస్తున్నారు. సాంకేతికత, మెరుగైన మౌలిక సదుపాయాల్లో పెట్టుబడులు పెట్టడం ద్వారా రైల్వే ఆస్తుల విశ్వసనీయతను పెంచుతున్నారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి వల్ల లోకోస్, ఓవర్ హెడ్ ఎక్విప్‌మెంట్ (ఓహెచ్‌ఈ) వంటి వ్యవస్థల్లో వైఫల్యాల శాతం దాదాపు 2 శాతానికి పరిమితమైంది. రైల్వే మార్గదర్శకాల ప్రకారం ట్రాక్, రోలింగ్ స్టాక్, ఓహెచ్‌ఈ, సిగ్నలింగ్ వంటి అన్ని ఆస్తులను సకాలంలో తనిఖీ చేసి నిర్వహణ చేపడతారు. జోనల్ రైల్వేలలో ప్రత్యేక అధికారులను నియమించి పనులను పర్యవేక్షిస్తున్నారు. నివారణ నిర్వహణ చర్యల ద్వారా రైళ్ల భద్రతను కూడా నిర్ధారిస్తున్నారు. రైల్వేలు ప్రత్యేక సమయపాలన డ్రైవ్‌లను నిర్వహించి సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నాయి. డీజిల్ లోకోమోటివ్‌లు, ఓహెచ్‌ఈ వైఫల్యాలు, సిగ్నల్ సమస్యలు, ట్రాక్ లోపాలు, రద్దీ, రోలింగ్ స్టాక్ సమస్యల వల్ల జరిగే ప్రతి రైలు ఆలస్యాన్ని అధికారులు విశ్లేషించి దిద్దుబాటు చర్యలు తీసుకుంటారు. రైళ్ల సజావుగా నడవడానికి ట్రాక్ స్థిరత్వం, డ్రైనేజీ మెరుగుపరచేందుకు బ్యాలస్ట్ లోతైన స్క్రీనింగ్ నిర్వహిస్తారు. అధిక సామర్థ్యంతో పనిచేసే బ్యాలస్ట్ క్లీనింగ్ మెషీన్లు (బీసీఎంలు) ఉపయోగించి ఈ పనిని చేస్తారు. హై అవుట్‌పుట్ బ్యాలస్ట్ క్లీనింగ్ మెషీన్లు (హెచ్‌ఓబీసీఎంలు) ఉపయోగించడం ద్వారా తక్కువ మాన్యువల్ జోక్యంతో ట్రాక్ బ్యాలస్ట్ బెడ్‌ను సమర్థవంతంగా, సమానంగా శుభ్రపరచడం సాధ్యమవుతుందని రైల్వే అధికారులు తెలిపారు.

## ఎస్బీఐలో రూ.75లక్షల హోమ్ లోన్ రావాలంటే ఎంత జీతం ఉండాలో తెలుసా..?



మధ్యతరగతి ప్రజల అతిపెద్ద కల.. ఒక సొంత ఇల్లు. ఆ కలను సాకారం చేసుకునే క్రమంలో హోమ్ లోన్ ఒక వరంగా మారుతుంది. అయితే గతంలో ఆకాశాన్ని తాకిన వడ్డీ రేట్లు.. ఇప్పుడు కొద్దిగా తగ్గాయి. ఈ క్రమంలో రూ.75 లక్షల లోన్ తీసుకోవాలంటే మీ నెలవారీ ఆదాయం ఎంత ఉండాలి? ఏ బ్యాంక్ తక్కువ వడ్డీని వసూలు చేస్తోంది? అనేది తెలుసుకుందాం.. ప్రస్తుతం సొంత ఇల్లు కట్టుకోవడం అనేది మధ్యతరగతి ప్రజలకు ఒక పెద్ద సవాలు. ఈ కలను సాకారం చేసుకోవడానికి మెజారిటీ ప్రజలు హోమ్ లోన్స్‌నే నమ్ముకుంటారు. గత ఏడాది రెపో రేటులో దాదాపు 1.25 శాతం తగ్గడంతో ప్రస్తుతం హోమ్ లోన్స్ వడ్డీ రేట్లు సామాన్యులకు అందుబాటులోకి వచ్చాయి. దీనివల్ల ఈఎంఐ భారం తగ్గి, రుణగ్రహీతలకు కొంత ఊరట లభిస్తోంది. ప్రస్తుతం దేశంలోని ప్రముఖ బ్యాంకులు 7.10 శాతం నుంచే గృహ రుణాలను ఆఫర్ చేస్తున్నాయి. ప్రభుత్వ రంగ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రస్తుతం సుమారు 7.25 శాతం వడ్డీ రేటుతో గృహ రుణాలను అందిస్తోంది. ఉదాహరణకు.. మీరు ాదీ× నుండి 30 ఏళ్ల కాలపరిమితితో రూ.75 లక్షల హోమ్ లోన్ తీసుకుంటే, మీ నెలవారీ ఈఎంఐ సుమారు రూ.51,000 వరకు ఉంటుంది. అయితే కేవలం ఈఎంఐ కట్టడమే కాకుండా మీ కుటుంబ అవసరాలకు కూడా డబ్బు మిగలాలి కాబట్టి బ్యాంకులు మీ ఆదాయాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తాయి.

**ఎంత జీతం ఉండాలి..?**

సాధారణంగా బ్యాంకులు లోన్ తీసుకునే వారి నికర ఆదాయంలో 40 నుండి 50 శాతం మాత్రమే ఈఎంఐకి కేటాయించేలా చూస్తాయి. దీని ప్రకారం.. మీరు రూ.50,000 ఈఎంఐ చెల్లించాలంటే మీ నెలవారీ జీతం కనీసం రూ.1 లక్ష లేదా అంతకంటే ఎక్కువ ఉండాలి. మీకు ఇదివరకే కార్ లోన్ లేదా పర్సనల్ లోన్ వంటి ఇతర రుణాలు ఉంటే, మీకు వచ్చే హోమ్ లోన్ మొత్తం ఇంకా తగ్గే అవకాశం ఉంటుంది.

**వడ్డీ రేట్లు ఇలా..?**

ప్రస్తుతం వివిధ బ్యాంకుల వడ్డీ రేట్లను పరిశీలిస్తే.. బ్యాంక్ ఆఫ్ ఇండియా అత్యంత తక్కువగా 7.10 శాతానికే రుణాలు ఇస్తోంది. కెనరా బ్యాంక్ 7.15 శాతం, పంజాబ్ నేషనల్ బ్యాంక్ 7.20 శాతం, పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్ సుమారు 7.30 శాతం వడ్డీని వసూలు చేస్తున్నాయి. ఈ రేట్లు మీ క్రెడిట్ స్కోరును బట్టి కొద్దిగా మారే అవకాశం ఉంటుంది.

**సిబిల్ ముఖ్యం**

హోమ్ లోన్ విషయంలో మీ క్రెడిట్ స్కోరు ఒక వజ్రాయుధం లాంటిది. మీ స్కోరు 750 కంటే ఎక్కువగా ఉంటే బ్యాంకులతో చర్చించి వడ్డీ రేటులో మరిన్ని రాయితీలు పొందే అవకాశం ఉంటుంది. అదే స్కోరు తక్కువగా ఉంటే రుణ ఆమోదంలో జాప్యం జరగడమే కాకుండా బ్యాంకులు ఎక్కువ వడ్డీని వసూలు చేసే ప్రమాదం ఉంది. కాబట్టి రుణం తీసుకునే ముందే వడ్డీ రేట్లు, మీ ఆదాయం మరియు ఇతర ఖర్చులను బేరీజు వేసుకోవడం చాలా ముఖ్యం.

## పెట్టుబడిదారులకు గోల్డెన్ ఛాన్స్.. చీూజులో 10 గ్రాముల గోల్డ్ ఫ్యూచర్స్ ప్రారంభం!

నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్ఈ) మార్చి 16 నుండి 10 గ్రాముల గోల్డ్ ఫ్యూచర్స్ కాంట్రాక్టులను ప్రారంభించనుంది. సెబీ ఆమోదంతో, చిన్న పెట్టుబడిదారులు కూడా గోల్డ్ డెరివేటివ్స్ మార్కెట్‌లో సులభంగా పాల్గొనే అవకాశం లభిస్తుంది. ఈ కాంట్రాక్ట్ 999 ప్యూరిటీ బంగారం డెలివరీని తప్పనిసరి చేస్తుంది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్ఈ) మార్చి 16 నుండి చిన్న పరిమాణంలో గోల్డ్ ఫ్యూచర్స్ కాంట్రాక్టులను ప్రారంభించనుంది. దేశంలోని అతిపెద్ద స్టాక్ ఎక్స్ఛేంజ్ కమోడిటీ డెరివేటివ్స్ విభాగంలో 10 గ్రాముల గోల్డ్ ఫ్యూచర్స్ కాంట్రాక్టును ప్రవేశపెడుతోంది. ఈ కొత్త కాంట్రాక్ట్ ప్రారంభంతో చిన్న పెట్టుబడిదారులు కూడా బంగారం ట్రేడింగ్‌లో సులభంగా పాల్గొనే అవకాశం పొందనున్నారు. ఎన్ఎస్ఈ అధికారిక ప్రకటన ప్రకారం కమోడిటీ డెరివేటివ్స్ విభాగంలో 10 గ్రాముల గోల్డ్ ఫ్యూచర్స్ కాంట్రాక్ట్ ట్రేడింగ్ మార్చి 16 నుండి ప్రారంభమవుతుంది. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ ద్వారా పెట్టుబడిదారుల కోసం ఈ కొత్త ప్రోడక్ట్ సిద్ధంగా ఉందని ఎక్స్ఛేంజ్ ప్రకటించింది. ఈ కాంట్రాక్ట్ ప్రారంభానికి ముందు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) నుండి అనుమతి కూడా లభించింది.

**కాంట్రాక్ట్ ముఖ్య అంశాలు**

**ట్రేడింగ్ యూనిట్: 10 గ్రాములు**
**డెలివరీ యూనిట్: 10 గ్రాములు**
**కాంట్రాక్ట్ సింబల్: గోల్డ్10జీ**
**కనీస ప్రైస్ మూవ్‌మెంట్: 10 గ్రాములకు రూ.1**

ట్రేడింగ్ సమయం సోమవారం నుండి శుక్రవారం వరకు ఉదయం 9:00 గంటల నుండి రాత్రి 11:30 లేదా 11:55 వరకు ఉంటుంది. యూఎస్ డేలైట్ సేవింగ్ పీరియడ్ ప్రకారం ఈ సమయం కొద్దిగా మారే అవకాశం ఉంది. ఈ కాంట్రాక్ట్‌కు రోజువారీ బేస్ ప్రైస్ లిమిట్ 6 శాతంగా నిర్ణయించారు. ఒకవేళ ఈ పరిమితి దాటితే, 15 నిమిషాల కూలింగ్ ఆఫ్ పీరియడ్ తర్వాత దీనిని 9 శాతం వరకు పెంచవచ్చు. ఇది మంత్లీ ఫ్యూచర్స్ కాంట్రాక్ట్‌గా ఉంటుంది. కాంట్రాక్ట్ గడువు నెల చివరి ట్రేడింగ్ డే వరకు ఉంటుంది. ఆ రోజు హాలిడే అయితే, ముందురోజు వర్కింగ్ డేను చివరి ట్రేడింగ్ డేగా పరిగణిస్తారు. ఈ గోల్డ్ ఫ్యూచర్స్ కాంట్రాక్ట్‌లో తప్పనిసరి డెలివరీ విధానం ఉంటుంది. డెలివరీ కోసం 999 ప్యూరిటీ కలిగిన 10 గ్రాముల బంగారం అంగీకరించబడుతుంది. మార్గదర్శకాల ప్రకారం బంగారం ఎల్‌బీఎంఏ (లండన్ బులియన్ మార్కెట్ అసోసియేషన్) ఆమోదించిన సప్లయర్ లేదా ఎన్ఎస్ఈ ఆమోదించిన సప్లయర్ నుండి రావాలి. అలాగే క్వాలిటీ సర్టిఫికేషన్ కూడా ఉండాలి. డెలివరీ ప్రక్రియ అహ్మదాబాద్‌లోని ఎక్స్ఛేంజ్ నియమించిన క్లియరింగ్ హౌస్ ద్వారా పూర్తవుతుంది. ఈ కొత్త 10 గ్రాముల గోల్డ్ ఫ్యూచర్స్ కాంట్రాక్ట్ ప్రారంభంతో చిన్న పెట్టుబడిదారులకు గోల్డ్ డెరివేటివ్స్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టడం మరింత సులభమవుతుందని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు.







## గుడ్ న్యూస్.. గ్యాస్ ధరలను భారీగా తగ్గించిన ఆదానీ గ్రూప్.. కొత్త రేట్లు ఇవే




పారిశ్రామిక రంగానికి ఊరటనిస్తూ అదానీ టోటల్ గ్యాస్ లిమిటెడ్ కీలక నిర్ణయం తీసుకుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి గ్యాస్ ధరలు తగ్గడంతో ఆ ప్రయోజనాన్ని పారిశ్రామిక వినియోగదారులకు బదిలీ చేస్తూ అదనపు సహజ వాయువు ధరలను భారీగా తగ్గించింది. పశ్చిమాసియా సంక్షోభం కారణంగా గ్యాస్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడినప్పటికీ, పరిశ్రమలపై భారం తగ్గించడమే లక్ష్యంగా కంపెనీ ఈ సవరణ చేపట్టింది. పారిశ్రామిక రంగానికి ఊరటనిస్తూ అదానీ టోటల్ గ్యాస్ లిమిటెడ్ కీలక ప్రకటన చేసింది. పారిశ్రామిక వినియోగదారులకు సరఫరా చేసే అదనపు సహజ వాయువు ధరలను భారీగా తగ్గిస్తున్నట్లు వెల్లడించింది. అంతర్జాతీయంగా అప్‌స్ట్రీమ్ గ్యాస్ ధరలు తగ్గడంతో ఆ ప్రయోజనాన్ని నేరుగా వినియోగదారులకు బదిలీ చేయాలని కంపెనీ నిర్ణయించింది. ఈ కొత్త ధరలు మార్చి 16, ఉదయం 6 గంటల నుండి అమలులోకి రానున్నాయి.

**ధరల తగ్గింపు వివరాలు**

పారిశ్రామిక వినియోగదారులు తమ కాంట్రాక్ట్ పరిమితికి మించి వాడే అదనపు గ్యాస్ ధరపై ఈ తగ్గింపు వర్తిస్తుంది.

పాత ధర: ప్రామాణిక క్యూబిక్ మీటర్‌కు రూ. 119.90
కొత్త ధర: ప్రామాణిక క్యూబిక్ మీటర్‌కు రూ. 82.95
తగ్గింపు: దాదాపు రూ. 36.95 మేర తగ్గింది.

**తగ్గింపుకు కారణాలు**

పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల వల్ల హార్ముజ్ జలసంధి గుండా నౌకల రాకపోకలు నిలిచిపోయాయి. దీనివల్ల భారతదేశానికి వచ్చే ఎల్ఎన్జీ సరఫరాలకు కొంత అంతరాయం ఏర్పడింది. ఈ క్రమంలో గ్యాస్ కొరత ఏర్పడకుండా ఉండేందుకు పారిశ్రామిక వినియోగదారులు తమ కాంట్రాక్ట్ వాల్యూమ్‌లో 40 శాతానికి వినియోగాన్ని తగ్గించుకోవాలని కంపెనీ గతంలోనే కోరింది. సరఫరా సవాళ్లు ఉన్నప్పటికీ, అప్‌స్ట్రీమ్ ధరలు తగ్గడంతో ఆ లాభాన్ని వినియోగదారులకు అందించాలని ాు+ా నిర్ణయించింది. గ్యాస్ పంపిణీ సమానంగా జరగాలని, అదే సమయంలో సిస్టమ్ స్థిరంగా ఉండాలనే లక్ష్యంతో ఈ ధరల సవరణ చేపట్టినట్లు కంపెనీ పేర్కొంది.

సామాన్యులపై ప్రభావం ఏంటి?

ఈ ధరల తగ్గింపు కేవలం పారిశ్రామిక, వాణిజ్య విభాగాలకు మాత్రమే పరిమితం అయ్యింది.

CNG -- వంట గ్యాస్ : అదానీ గ్యాస్ వాల్యూమ్‌లో 70 శాతం గృహ అవసరాలకు, వాహనదారులకే సరఫరా అవుతుంది. ఈ విభాగాల ధరల్లో ఎలాంటి మార్పు లేదు. దిగుమతి చేసుకున్న గ్యాస్: మిగిలిన 30 శాతం దిగుమతి చేసుకున్న ాచీ+ ద్వారా వస్తుంది. దీనినే పరిశ్రమలకు కేటాయిస్తారు. ప్రస్తుత తగ్గింపు ఈ విభాగానికే వర్తిస్తుంది. సరఫరాలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమిస్తూనే, పరిశ్రమలకు భారం తగ్గించే దిశగా అదానీ-టోటల్ గ్యాస్ వేసిన ఈ అడుగు పారిశ్రామిక వర్గాల్లో హర్షం వ్యక్తం అవుతోంది. దీనికి సంబంధించి గెయిల్ ఇండియా నుండి మరిన్ని స్పష్టతలు కోరినట్లు కంపెనీ తెలిపింది. దీనివల్ల భవిష్యత్తులో సరఫరా మరింత మెరుగుపడే అవకాశం ఉంది.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2018/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com